# బీఆర్ఎస్‌తోనే భరోసా

- బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్
- కాంగ్రెస్, బీజేపీ నుంచి పెద్ద సంఖ్యలో పార్టీలో చేరిక

వెల్గటూర్, నవంబర్ 6: కిషన్‌రావుపేట గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పొనుగోటి విజయరంగారావు ఆధ్వర్యంలో ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సోమవారం ధర్మపురిలో వారికి మంత్రి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూ, దళితుల అభివృద్ధికి దళిత బంధు స్కీం తీసుకువచ్చి వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న మహానుభావుడు కేసీఆర్ అని కొనియాడారు. పార్టీలో చేరిన వారు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నైనాల శంకరయ్య, బీజేపీ గ్రామాధ్యక్షుడు కాష నరేశ్, నాయకులు ఇంజపురి అంజి, మోకెనపల్లి సాగర్, మేర్గు కుమార్, మోకెనపల్లి రఘు, ఇంజపురి అనిల్, కల్లు ప్రశాంత్, మేర్గు ప్రకాశ్, కాష రాజేందర్ ఉన్నారు. కాగా కార్యక్రమంలో సర్పంచ్ మేర్గు కొమురయ్య, ఉప సర్పంచ్ పూదరి రాజేందర్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు బొగే రాజయ్య, నరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్, నాయకులు అల్లునూరి సతీశ్, కల్లు నారాయణ, అన్నమనేని వెంకటేశ్వర్‌రావు, నైనాల మల్లారెడ్డి, మోకెనపల్లి బాబు, గౌరి మధుకర్, తరాల్ల శివకుమార్, శేఖర్ తదితరులు ఉన్నారు.



పొనుగోటి విజయరంగారావు ఆధ్వర్యంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి ఈశ్వర్

## మ్యానిఫెస్టోను ఇంటింటికీ వివరించాలి

**అభివృద్ధిని చూసే పార్టీలో చేరికలు.. ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఈశ్వర్.. వంద మంది ముదిరాజ్ యువకుల చేరిక**

ధర్మపురి/ధర్మపురి రూరల్, నవంబర్ 6: నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఇంటింటికీ వివరించాలని ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఈశ్వర్ పార్టీ కార్యకర్తలను ఆదేశించారు. సోమవారం ధర్మపురి పట్టణంలోని వివిధ పార్టీలకు చెందిన వంద మంది ముదిరాజ్ యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి ఈశ్వర్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్‌లో క్రమశిక్షణ ప్రధానమని సూచించారు. తెలంగాణ వచ్చాక జరిగిన అభివృద్ధి, గతంలో కాంగ్రెస్ పాలనలో పడ్డ కష్టాలను ప్రజలకు వివరించాలన్నారు. డెబ్బై ఏండ్లు పాలించిన కాంగ్రెస్ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందన్నారు. సరిపడా కరెంటు లేక పడ్డ గోసను ప్రజలకు గుర్తుచేయాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తానన్నారు.

## రైతుబంధు రూ.16 వేలు కావాలంటే

# బీఆర్ఎస్‌ను గెలిపించండి

- గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం
- కారు గుర్తుకు ఓటెయ్యాలని విన్నపం



ధర్మపురి : ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ధర్మపురి/ధర్మపురి రూరల్, నవంబర్ 6: పట్టణం, మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌కు మరోసారి అధికారం ఇవ్వాలని కోరారు. ప్రచారంలో డీసీఎమ్మెస్ చైర్మన్ డా.ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీటీసీ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్ కుమార్, వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కౌన్సిలర్లు వేణు, అశోక్, యూనస్, అనంతుల విజయలక్ష్మి-లక్ష్మణ్, వొడ్నాల ఉమాలక్ష్మి-మల్లేశం, తరాల కార్తీక్, కో ఆప్షన్ సభ్యుడు ఉజ్మా తబుస్సం-షబ్బీర్, అలీం, నాయకులు సంగి శేఖర్, ఇనగంటి వెంకటేశ్వరరావు, భారతపు మంజుల-గుండయ్య, గడ్డం బాలరాజు, ఆకుల రాజేశ్, రవి, విజయ్, హరిబాబు పాల్గొన్నారు.

పెగడపల్లి, నవంబర్ 6: ల్యాగలమర్రి, రాములపల్లి గ్రామాల్లో సోమవారం ధర్మపురి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతగా పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచులు ఉమ్మెంతుల వనజ-భాస్కర్‌రెడ్డి, తోట గంగాభవాని-శ్రీనివాస్, బాబుస్వామి, ఎంపీటీసీ మందపల్లి అంజయ్య, నంచర్ల విండో చైర్మన్ మంత్రి వేణుగోపాల్, మార్కెట్ వైస్ చైర్మన్ ఆంజనేయులు, పార్టీ మండలాధ్యక్షుడు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకన్న, మాజీ సర్పంచ్ గుర్రాల సత్య-లింగరెడ్డి, పార్టీ నాయకులు గోలి సురేందర్‌రెడ్డి, మాదారపు కరుణాకర్‌రావు, బొమ్మెన స్వామి, ఇనుకొండ మోహన్‌రెడ్డి, నగావత్ తిరుపతినాయక్, పుప్పాల అంజి, గంధ్ర ప్రవీణ్‌రావు, నాగుల రాజశేఖర్‌గౌడ్, తోడేటి లోకేశ్‌యాదవ్, కనకయ్య, తోట మహేందర్, కట్ల తిరుపతి, పత్తెం మల్లేశం, పాదం తిరుపతి, తోడేటి లోకేశ్‌యాదవ్, నాగుల రాజశేఖర్‌గౌడ్, సాయిని రవీందర్, పులి రాజేశం, బత్తుల ప్రదీప్, ముద్దం మల్లేశం, నేరెళ్ల మహేశ్, బోగ లక్ష్మీనారాయణ, లక్ష్మణ్ తదితరులున్నారు.

వెల్గటూర్, నవంబర్ 6: బీఆర్ఎస్ ధర్మపురి అభ్యర్థి, రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం రాజక్కపల్లిలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వాహించారు. కార్యక్రమంలో గ్రామాధ్యక్షుడు ఎర్రోళ్ల సతీశ్, సర్పంచ్ బోడకుంటి రమేశ్, ఏఎంసీ చైర్మన్ పత్తిపాక వెంకటేశ్, ఉప సర్పంచ్ మోత్కూరి మంగ-శేఖర్, నాయకులు బొడ్డు సంతోష్, మర్రి పోచయ్య, పత్తిపాక మనోహర్, బొడ్డు రమేశ్, బూరగడ్డ సంతోశ్, వెంకటేశ్, మధుకర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లి, నవంబర్ 6: నందిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు గడపగడపకూ ప్రచారం చేశారు. కొప్పుల ఈశ్వర్‌ను గెలిపిస్తే మండలం అభివృద్ధి చెందుతుందని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ఈశ్వర్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జలంధర్, ప్యాక్స్ అధ్యక్షుడు రాజసమన్‌రావు, ఎంపీటీసీ రాజన్న, పార్టీ మండల కో ఆర్డినేటర్ గంగాధర్, బీఆర్ఎస్ నాయకులు మల్లా రెడ్డి, కిషన్, గంగా రెడ్డి, రాజేశ్వర్ పాల్గొన్నారు.

ధర్మారం, నవంబర్ 6: ధర్మపురి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేయాలని ధర్మారం మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ నాయకులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. మాలల ఐక్యవేదిక నాయకులు బొడ్డు రాములు, భారత స్వామి, చేనెల్లి సాయి కుమార్, దాసరి స్వామి, పానగంటి కిషన్ ఆధ్వర్యంలో సోమవారం పత్తిపాక గ్రామంలోని మాల వాడల్లో పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈశ్వర్‌ను గెలిపిస్తే నియోజక వర్గంలోని దళితులందరికీ దళిత బంధు సాయం వస్తుందని వారు వివరించారు. ఈ సందర్భంగా కొప్పులకు ఓటేస్తామని మాల కులస్తులు తీర్మానం చేశారు. ఇక్కడ మాల సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి రాజయ్య, కుల సభ్యులు మందాల హరీశ్, అనంతుల మల్లయ్య, గుడిమందుల శ్రీనివాస్, కర్ర తిరుపతి, సినెల్ల లచ్చయ్య, కొత్తపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కొత్తూరు గ్రామంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి, కొత్తూరు క్లస్టర్ ఇన్‌చార్జి దొనికెని తిరుపతి గౌడ్, సర్పంచ్ తాళ్ల మల్లేశం గౌడ్, ఉప సర్పంచ్ రాజేశ్వరి, బానోతు రాజేశం నాయక్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు బానోతు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో మంత్రి ఈశ్వర్‌కు ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మద్దెల నర్సయ్య, వార్డు సభ్యులు పులకొల్ల సుజాత-లింగమూర్తి, మెతుకు సుమలత-రవి, సామల రాజయ్య, కో ఆప్షన్ సభ్యుడు సాయిని కొమురయ్య, మామిడి అంజయ్య, చొప్పదండి మల్లేశం, నేరువట్ల మధు, కొర్ర సంతోష్ నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.



పెగడపల్లి : ల్యాగలమర్రిలో..



వెల్గటూర్: రాజక్కపల్లిలో..



గొల్లపల్లి: నందిపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

## బీఆర్ఎస్‌తోనే క్రిస్టియన్ల అభ్యున్నతి

**చర్చి పాస్టర్ల ఆత్మీయ సమ్మేళనంలో కొప్పుల ఈశ్వర్**

ధర్మపురి, నవంబర్ 6: బీఆర్ఎస్ హయాంలోనే క్రిస్టియన్లకు అన్ని రకాలుగా మేలు జరిగిందని ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. సోమవారం ధర్మపురి పట్టణంలోని ఎస్‌హెచ్ గార్డెన్స్‌లో నియోజకవర స్థాయి క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ సేవకుల సహవాసపు పాస్టర్ల కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఈశ్వర్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం చర్చిల నిర్వహణకు, క్రైస్తవుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిచ్చిందన్నారు. హైదరాబాద్‌లోని కోకాపేటలో రెండెకరాల స్థలంలో ₹10కోట్లతో క్రిస్టియన్ భవన నిర్మాణం చివరిదశలో ఉందన్నారు. క్రిస్టియన్ల అభ్యున్నతికి ఎన్నో పథకాలను తీసుకొచ్చినట్లు వివరించారు. సమైక్య పాలనలో చర్చిల నిర్మాణానికి కఠిన నిబంధనలు ఉండేవని, స్వపరిపాలనలో స్థానిక సంస్థల అనుమతితోనే చర్చిల నిర్మాణానికి సులభంగా వీలు కల్పించామన్నారు. గత ప్రభుత్వాలు క్రిస్మస్ వేడుకలను నామమాత్రంగానే నిర్వహించేవారని విమర్శించారు. సీఎం కేసీఆర్ ప్రతీ సంవత్సరం ఎల్‌బీ స్టేడియంలో 15వేల మందితో అధికారికంగా వేడుకలు నిర్వహించడమే కాకుండా వారితో కలిసి క్రిస్మస్ ప్రేమ విందులో పాల్గొంటూ వస్తున్నారన్నారు. క్రిస్టియన్ పండుగలను అధికారికంగా నిర్వహించడంతో పాటు ప్రతీ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2.85లక్షల కుటుంబాలకు క్రిస్మస్ కానుకలు అందజేస్తున్నామన్నారు. విదేశాల్లో ఉన్నత చదువులు చదువుకోడానికి విద్యార్థులకు ₹20లక్షల ఓవర్సీస్ స్కాలర్‌షిప్ అందజేస్తున్నారని గుర్తు చేశారు. కాగా క్రిస్టియన్లు కొన్ని సమస్యలను మంత్రికి విన్నవించారు. క్రైస్తవుల కీలక సమస్యల పరిష్కారానికి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ప్రతీ క్రిస్టియన్ బీఆర్ఎస్‌కు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీటీసీ బత్తిని అరుణ, క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు పాస్టర్ నాథనియల్, ఉపాధ్యక్షులు పాస్టర్ డేవిడ్, సుధాకర్, ప్రధాన కార్యదర్శి ఫాదర్ క్యాతం యోన, జాయింట్ సెక్రటరీ పాస్టర్ శాంతికుమార్, కోశాధికారి పాస్టర్ ప్రకాశ్, సభ్యులు ఉన్నారు.

## కండ్లల్లో మట్టికొట్టి పుస్తెల తాడు చోరీ

వెల్గటూర్, నవంబర్ 6: కండ్లల్లో మట్టి కొట్టి మహిళ మెడలో నుంచి పుస్తెల తాడు లాక్కెళ్లిన ఘటన వెల్గటూర్ మండల కేంద్రంలో సోమవారం ఉదయం జరిగింది. వివరాల్లోకెళ్తే.. గరిమిల్ల సురేశ్ మండల కేంద్రంలోని పాతవాడ వాటర్ ట్యాంక్ సమీపంలో నివాసం ఉంటూ ప్రధాన రోడ్డులో కిరాణ దుకాణం నిర్వహిస్తున్నాడు. కాగా సోమవారం ఉదయం సురేశ్ కిరాణా దుకాణానికి వెళ్లాడు. అతడి భార్య సౌజన్య ఇంట్లోని దేవుడి గదిలో పూజలు చేసుకుంటుంది. ఈ క్రమంలో ఇంట్లోకి ఎవరో వచ్చినట్లు శబ్ధం రావడంతో బయటకు వచ్చి చూస్తుండగానే గుర్తు తెలియని వ్యక్తి ముఖానికి మాస్క్ పెట్టుకుని వచ్చి సౌజన్య కండ్లల్లో మట్టి కొట్టాడు. అనంతరం ఆమె మెడలోని రెండున్నర తులాల పుస్తెల తాడును లాక్కొని పరారయ్యాడు. దీని విలువ ₹2 లక్షల వరకు ఉంటుందని బాధితురాలు తెలిపింది. సమాచారం అందుకున్న ఎస్ఐ శ్వేత ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీంను రప్పించి వివరాలు సేకరిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.